Name of the Publication: Namaste Telangana

Date: 09.11.2014

Page No: 08

Edition: Hyderabad (Maheshwaram)

Headline: Social service is every one's responsibility

హామీలన్నీ నెరవేరుస్తాం

● 'ఆసరా' పథకం ప్రారంభోత్సవంలో
పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

మహేశ్వరం, (బీ మీడియా) : బంగారు తెలంగాణ నిర్మాణానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తెలిపారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చడానికి ప్రభుత్వం నిరంతరం కృషిచేస్తుందని తెలిపారు. మండలంలోని చిన్నతూప్ర గ్రామంలో శనివారం ఆయన స్థానిక ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డితో కలిసి ప్రభుత్వం 'ఆసరా' పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన ప్రకారం వృద్ధులకు, వితంతువులకు రూ.1000, వికలాంగులకు రూ. 1500 పింఛన్‌లు అందజేస్తున్న ఘనత ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన మాటకు కట్టుబడి అనేక సంక్షేమ పథకాలకు రూపకల్పన చేస్తున్నారని చెప్పారు. ఇకపర రాష్ట్రాల్లో పింఛన్‌లు రూ.400 నుంచి రూ.600 వరకు మాత్రమే ఇస్తున్నారని, తెలంగాణ ప్రభుత్వం అందుకు రెట్టింపు మొత్తం ఇస్తోందని చెప్పారు. స్వరాష్ట్రంలో, స్వపరిపాలనలో పేదలను ఆదుకోవడానికి అన్ని చర్యలు తీసుకుంటామని అన్నారు. నిరుపేద ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సిక్కు యువతులకు 'కల్యాణలక్ష్మి' పథకం ద్వారా సహాయం చేస్తున్నామని, త్వరలోనే కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య, ఇంటింటికి రక్షిత మంచినీటి సరఫరా తదితర పథకాలను సైతం అమలు చేస్తామని చెప్పారు.

ప్రతిపక్షాలవి పసలేని మాటలు : తీగల కృష్ణారెడ్డి

కొందరు మనిలేని వారు పింఛన్‌లు, రేషన్‌కార్డులు తొలగిస్తున్నారని ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని, అటువంటి మాటలు నమ్మవద్దని మహేశ్వరం ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి విమర్శించారు. అర్హులైన వారందరికీ పింఛన్‌లు, ఆసరా భద్రత కార్డులు ఇప్పిస్తామని చెప్పారు. పింఛన్ల రాని అర్హులు తరువాత దరఖాస్తు చేసుకుంటే మంజూరు చేస్తారని చెప్పారు. పేదల సంక్షేమం పట్ల తనకున్న నిబద్ధతను ప్రభుత్వం

ఉచిత వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకుంటున్న ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి

చేసి బంగారు తెలంగాణ నిర్మాణానికి కృషిచేస్తామని చెప్పారు. ఆసరా భద్రత కార్డులో ప్రతి ఒక్కరికి 6 కిలోల దొడ్డు బియ్యం ఇస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం మహిళల భద్రత కోసం 181 టోల్‌ఫ్రీ నెంబర్‌ను ఏర్పాటు చేసిందన్నారు. సమావేశంలో సరూర్‌నగర్ ఆర్డీవో యాదగిరిరెడ్డి, తహసీల్దార్ గోపీరామ్, ఎంపీటీసీలో నీరజ, ఈవోపీఆర్‌డీ స్మిత,వీఆర్‌వో శ్రీనివాస్, ఎంపీటీ స్నేహమురేశ్, వైస్ ఎంపీపీ సుస్మనవీన్, జడ్పీటీసీ ఈశ్వర్‌నాయక్, చిన్నతూప్ర గ్రామ సర్పంచ్ బాలమ్మ, ఉపసర్పంచ్ గోపాల్‌నాయక్, ఎంపీటీసీ తొంట రాములు, సర్పంచ్‌లు యాదమ్మ, రాజేశ్‌రెడ్డి, ఆనందం, టీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొత్తమనోహర్‌రెడ్డి, నాయకులు కూన యాదయ్య, పాండురంగారెడ్డి, నర్సింహాగౌడ్, ఎం.ఆంజనేయులు, చంద్రశేఖర్‌రెడ్డి, నర్సింగ్‌రావు, పాండుగౌడ్, బోయ బైపాల్‌రెడ్డి, పి.నవీన్‌రెడ్డి, అశోక్, డాగూర్ పాల్గొన్నారు.

'ఆసరా' పథకంతో నిరూపించుకుందని అన్నారు. ప్రభుత్వంపై ప్రజలు ఎంతో నమ్మకంతో ఉన్నారని, వారి ఆకాంక్షల మేరకు చిత్తశుద్ధితో పని

సమాజ సేవ ప్రతి ఒక్కరి బాధ్యత

మహేశ్వరం : నిరుపేద ప్రజలకు సామాజిక సేవ చేయాలనే ఉద్దేశం ప్రతి ఒక్కరిలో ఉండాలని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డిలు అన్నారు. మండలంలోని తుమ్మలూరు గ్రామ సమీపంలోని మ్యాక్స్ ప్రాజెక్టులో శనివారం అపోలో ఆస్పత్రి, రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో వైద్య శిబిరం, రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల ఆరోగ్యం పట్ల శ్రద్ధతో ఉచిత శిబిరం ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు. ప్రతి ఒక్కరు ప్రజాసేవకు ముందుకువచ్చినప్పుడే సమాజంలో అంతరాలు తగ్గిపోతాయని చెప్పారు. మ్యాక్స్ ప్రాజెక్టు మేనేజింగ్ డైరెక్టర్ మీర్ నాసర్‌అలీ మాట్లాడుతూ వైద్య శిబిరంలో 250 మంది ప్రజలకు వైద్యసేవలు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ స్నేహ సురేశ్, తుమ్మలూరు సర్పంచ్ యాదమ్మ, ఉపసర్పంచ్ కుబుణాకర్‌రెడ్డి, వార్డు సభ్యుడు శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.